మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## మండలానికి 50 మందికి బిసి బంధు మంజూరు

### చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 50 మంది బిసిలకు బిసి బంధు మంజూరు అయినట్లు ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. బిసి బంధు మంజూరైన లబ్ధిదారులకు నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని మార్కండేశ్వర మందిర ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చెక్కులు అందించారు. మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన హద్నూర్ గ్రామానికి చెందిన మంగలి గైబు, చాకలి శంకర్, చాకలి శివానంద్, చాకలి అలివేలిలతో పాటు ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ ఎంఆర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు మంగలి మహేశ్, హద్నూర్ ఉప సర్పంచ్ శబ్బీర్ ఖాన్, వార్డు సభ్యులు సంగారెడ్డి, చాకలి ఆశప్ప, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా

**కొల్చారం, ఆగస్టు10 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కొల్చారం తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు నమోదు, సద్విని యోగం ప్రాముఖ్యతను వివరించారు. 01-10-2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు లీస్టులో పేరు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యతిరాజవల్లి, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, రెవెన్యూ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## చేర్యాలలో రూ.1కోటి 30లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**కంది, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలోని చేర్యాల గ్రామంలో 1 కోటి 30లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజి, గ్రామ పంచాయితీ భవనం, మహిళా సమాఖ్య భవనం నిర్మాణాతలకు గురువారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజి, పంచాయితీ భవనం, మహిళా సమాఖ్య భవనం నిర్మాణా లకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత కార్పోరేషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రావణ్, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సరళ పుల్లారెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు చేర్యాల ప్రభాకర్, కృష్ణగౌడ్, ఖాజా ఖాన్, మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

### బీసీ, మైనార్టీ, దళితబంధు, గృహలక్ష్మీ దరఖాస్తులను

## 16లోగా పరిశీలన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బీసీ కులవృత్తిదారులకు, మైనార్టీ పేదలకు అర్థిక సహాయం, దళిత బంధు, గృహలక్ష్మీ పథకం కోసం చేసుకున్న దరఖాస్తులను ఈనెల 16వలోపు పరిశీలన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అధికారులను అదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమా వేశంలో మాట్లాడారు. నిరుపేద బీసీ, ఎస్సీ, మైనార్టీ ప్రజలు అర్థికంగా ఎదిగేందుకు బీసీ కుల వృత్తిదారులకు ఒక లక్ష రూపాయాల అర్థిక సహయం, ఎస్సీల కోసం దళిత బంధు, మైనా ర్టీలకు లక్ష అర్థిక సాయం కార్యక్రమాలను చేపట్టడం జరిగిం దన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేద ప్రజలకు గృహ లక్ష్మీ పథకం ద్వారా గృహాల మంజురు కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి 16లోగా రిపోర్టు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శ్రీరామ్‌రెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి మురళి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి గోపాల్‌రెడ్డి, గడా ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడాలి

### ఏఐసీసీ కార్యదర్శి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ వీసీ విష్ణునాథ్



ఏఐసీసీ కార్యదర్శి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ వీసీ విష్ణునాథ్‌కు ఏకగ్రీవ తీర్మాణం అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, అగస్టు 10, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసికట్టుగా పార్టీ కోసం సైనికుల్లా పని చేసి పార్టీకి పుర్వవైభవం తీసుకురావాలని ఏఐసీసీ కార్యదర్శి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ వీసీ విష్ణునాథ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తాదూరి బాలగౌడ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని తెలుపాలన్నారు. ప్రతి గ్రామంలో కా ంగ్రెస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలు ఉన్నారని అందరిని కలుపుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు, రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. స్థానికులకే టికెట్ ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు అందించిన ఏకగ్రీవ తీర్మాణాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరి పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు దరిపల్లి చంద్రం, పూజల హరికృష్ణ, డాక్టర్ లక్కరసు సూర్యచంద్ర వర్మ, గూడూరి శ్రీనివాస్, మాజార్ మాలిక్, ముద్దం లక్ష్మీ, గంప మహేందర్‌రావు, నాయిని నర్సింహ్మారెడ్డి, గణేష్, శంకర్, రామచంద్రం, కలిముద్దీన్, జంగిటి శీను, షాబుద్దీన్, గాజుద్దీన్, అనిల్, రాకేష్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పార్టీ కోసం పని చేస్తున్న స్థానిక నాయకులకే టికెట్ కేటాయించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మాణం అందజేశారు.

## పెండింగ్‌లో ఉన్న విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలి



ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మెదక్ జిల్లా తపస్ ఆధ్వర్యంలో గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని విడనాడి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధిక మొత్తంలో హాజరైన ఉపాధ్యాయులు మక్త కంఠంతో నినదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని, పాఠశాల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ బకాయిలు వెంటనే బిడుదల చేయాలని, పీఆర్సీ కమిటీ వెంటనే వేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెడ్ మాస్టర్‌ను, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 19న ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తా మని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు ఆర్వి రామారావు, తపస్ నాయకులు రాగి రాములు, దత్తాత్రేయ కులకర్ణి, వెంకటస్వామి, మాధవరెడ్డి, సుజాత, మాధవి, గోపాల్, రాజు, నరేందర్, సాయిలు, సంగీత, ప్రభాకర్,

### తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్
### తపస్ రాష్ట్ర కార్యదర్శి : శ్రీనకర్‌రెడ్డి

ఉమ్లా నాయక్, వెంకటేషన, మల్లేష్, నాగేశ్వరరావు, నరేందర్, గురుచరణన, నరేందర్, సంతోష్, భానుచందర్‌రెడ్డి, కృష్ణమూర్తి, నాగిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట...

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం పట్ల పూర్తిగా అనసరిస్తూన్న విధానాలు సమాజ పతనానికి దారితీస్తాయని..విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిన ఏ సమాజం చరిత్రలో బాగు పడలేదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర కార్యదర్శి శ్రీనకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట గురువారం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఉద్యమ జాగరణలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడారు.దేశ అభివృద్ధికి మూల కారణమైన విద్య వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బంగారు తెలంగాణ సాధన ఏలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ సాధిస్తామని చెబుతున్న ప్రభుత్వం అజ్ఞాన తెలంగాణ వైపు అడుగులు వేస్తుందన్నారు. నిరంకుశ ప్రభుత్వాన్ని ఏ విధంగా ఎదర్కోవాలో పాఠాలు చెప్పే పంతుల్లకు తెలుసున్నారు. ఉపాధ్యాయుల మూలంగా తెలంగాణ వచ్చిందన్న విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దని..అలాంటి ఉపాధ్యాయుల మీద నిర్బంధాన్ని విధించడం సరికాదన్నారు. పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్ధన్, ఎస్‌జిటియు జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళీధర్ తదితరులు మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌కు అందించారు. ధర్నాలో ఎస్టీటీయూ, పీఈటీఎటిఎస్, టిఎస్‌సిపి సభ్యులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

## డబుల్ బెడ్ రూమ్‌ల అవినీతిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి



నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, నర్సాపూర్ బిజెపి నాయకులు తదితరులు

**నర్సాపూర్, కౌడిపల్లి, అగష్టు 10. ప్రభాతవార్త:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అవినీతి పై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ డిమాండ్ చేశారు.గురువారం మెదక్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బిజెపి అధ్వర్యంలో తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ల సాధన పై నిరసన ర్యాలీ కార్యక్రమానికి వెళుతున్న హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ నర్సాపూర్ వచ్చినందున నర్సాపూర్ బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కాగా నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఏడు సంవత్సరాలు గడుస్తున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈటెల రాజెందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాసి రకంగా ఉన్నాయన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 91 వేల ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు కేవలం 35 వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేశారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం అదు కో సంస్త ద్వార తెలంగాణా రాష్ట్రానికి 9 వేల కోట్లు ఇవ్వగా వాటితో తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఖర్చు పెడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిద రాష్ట్రాల్లో మూడున్నర కోట్ల ఇండ్లు కట్టించారని అన్నారు. కెసిఆర్ మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప పనులు మాత్రం తంగెళ్ళు దాటవని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటి వరకు ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. ఎన్నికట్టించారు. ఎంత ఖర్చు చేశారు తదితర విషయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నర్సాపూర్‌లో 500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు.ఈ 5 వందల ఇండ్లకు అబ్దిదారుల నుంచి రెండు వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎన్నికల సమయం వరకు కూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయరని తెలిపారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ను వచ్చె ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. కాగా రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి అందరి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి వారి సొంత ఇంటి కల నేరవేరుస్తామని హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ వెల్లడించారు..ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్,బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్,, జిల్లా ధ్రాన కార్యదర్శి సురేశ్,బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులుఆంజ నేయులు గౌడ్, నర్సాపూర్ బిజెపి నాయకులు కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.

### కౌడిపల్లిలో బ్రహ్మరథం పట్టిన బిజెపి శ్రేణులు

బిజెపి పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ కాన్వాయ్ కౌడిపల్లికి చేరుకోగానే బిజెపి శ్రైణులు పార్టీ ఉపాధ్యక్షులు రాజెందర్ అధ్వర్యంలో బారీ బాణసంచా ఎల్చి బ్యాండ్ మేళాలతో ఘనస్వాగతం పలికారు. ముదిరాజ్ మహిళలు ఈటెల రాజెందర్‌కు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ కు మంగళహరతులు ఇచ్చి వీర తిలకం దిద్దారు.నర్సాపూర్ నియోజకవర్గ గడ్డ పైన కమలం జెండా ఎగుర వేయడం ఖాయమని అన్నారు.బిఆర్ఎస్ అవినీతి బాగోతానికి ఓటర్లే తగిన బుద్ది చెబుతారని అన్నారు. ఈటెల రాజెందర్ బారీ కాన్వాయ్ ను చూసిన బిజెపి యువత లో నయా జోష్ పెరగి కేరింతలతో నృత్యాలు చేశారు.మెదక్ జిల్లా కలెక్టర్ ఎదుట తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్‌ల అవినీతి బాగోతం పై నిరసన కార్యక్రమానికి తిమ్మాపూర్ గిరిజన మహిళలు స్థానిక నాయకడు సుధాకర్, శ్రీహరి అధ్వర్యంలో గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజెందర్, అశోక్, రాకేశ్, రఘువీరారెడ్డి, కార్యకర్తలుఅ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన తెలుపుతున్న దృశ్యం

## దళితులపై వివక్ష చూపడం ప్రభుత్వానికి తగదు : శ్రీనివాస్‌గౌడ్

**రామచంద్రాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** దళితులపై తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపడం తగదని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. నియోజకవర్గంలోని 111, 112 డివిజన్ పరిధిలోని దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని గురువారం రామచంద్రాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్ ప్రిసిడెంట్ ఈశ్వర్ సింగ్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన దళితులకు మాత్రమే దళిత బంధు పథకంలో డబ్బులు అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి పథకం మంజూరు అయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరిం చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ, నాయకులు నర్సింగ్‌రావు, సుధాకర్‌గౌడ్, అశోక్ ముదిరాజ్, డివిజన్ ఉపాధ్యక్షులు నవీన్ గౌడ్, వినోద్, కోశాధికారి జగన్, ప్రధాన కార్యదర్శులు సామ్రాట్, నాగేష్, పాషా, శంకర్, హరీష్‌కుమార్, గిరి, మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, శ్యాంరావు, కెఎస్‌జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



మాతశిశు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** విధుల్లో ఎవరైన సరే నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మించిన మాతశిశు సంక్షేమ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి ఆసుపత్రికి వస్తుంటారు కాబట్టి ఆసుపత్రిలో ఎల్లవేళలా డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. వర్షాకాలం సీజన్ కాబట్టి ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ప్రజలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉం డాలని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నూతనంగా డాక్టర్లను కూడా నియమకం చేపట్టిందన్నారు. ఆసుపత్రిలో ఎలా వైద్య సేవలు అందుతున్నాయని సిబ్బందిని ఆడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రుబినీబేగం నజీబ్, కోఆప్షన్ సభ్యులు నవాబ్, ఖేడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నగేష్ తదితరులు ఉన్నారు.

### గౌడ కులస్థులకు ప్రభుత్వం పేద్దపీట

మన ముఖ్యమంత్రి కేసీఆర్ గౌడ కులస్థుల సంక్షేమం కొరకు అనేక నిధులు కేటాయించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గౌడల సంఘం భవన నిర్మాణం కొరకు వెంకటాపూర్ చౌరస్తా, ఎంపీడీఓ కార్యాలయం వద్ద నాలుగు గుంటల భూమిని భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గౌడల గురించి ఎ నాయకులు పట్టించుకోలేదని అన్నారు. ఓట్లు దండుకున్నారే తప్ప అభివృద్ధి ఏ మాత్రం చేయలేదని అన్నారు. తెరాస ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత గౌడల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, కృష్ణాపూర్ సొసైటీ చైర్మన్ కృష్ణాగౌడ్,రాంచందర్‌గౌడ్,బిఆర్ఎస్ నారాయణఖేడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ వి అధ్యక్షులు తుర్కాపల్లి అంజాగౌడ్, సత్యగౌడ్, దాస్‌గౌడ్, తుకారాంగౌడ్, సుభాష్ గౌడ్,శ్రీనివాస్‌గౌడ్, విఠల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే పరామర్శ:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి వ్యక్తిగత ఫోటో గ్రాపర్ నానమ్మ అనారోగ్యంతో మరణించింది. గురువారం మరణవార్త తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కృష్ణాపూర్ సర్పంచ్ కృష్ణగౌడ్,బిఆర్ఎస్ పారీ పట్టణ అధ్యక్షులు నగేష్ తదితరులు ఉన్నారు.

## వృతి విద్యతో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి : రాణి కుమ్ముదిని




సమావేశంలో మాట్లాడుతున్న రాణి కౌముదిని

**కొండపాక, అగస్టు 10, ప్రభాతవార్త :** వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి అని లేబర్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణి కౌముదిని అన్నారు. కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు సీఎస్‌అర్ ఫండ్ కింద ప్రసాద్ సీడ్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్, అర్‌ఓ ప్లాంట్, కంప్యూటర్‌లను గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విదా ్యర్థులు మెరుగైన ఉపాధి అవకాశం కోసం శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ కంపెనీలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన హరీష్‌వర్ధన్ సన్మానిస్తున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

## ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా హరీష్‌వర్ధన్

**నర్సాపూర్, ఆగస్టు 10.ప్రభాతవార్త:** ఎన్ఎస్‌యుఐ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా హరీష్‌వర్ధన్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ విధ్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా హరీష్‌వర్ధన్ ఎంపిక చేయగా ఆయనకు బాధ్యతలను అప్పగించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన హరీష్‌వర్ధన్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. నిరంతరం విధ్యార్థులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈసందర్భంగా నూతనంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన హరీష్‌వర్ధన్ ను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అభినందించి నర్సాపూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శాలేవాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోదౌల్తాబాదన సర్పంచ్ వెంకటేవన, పిసిసి మైనార్టి సెల్ కార్యదర్శి హకీమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ ,థన్‌సింగ్, నర్సింలు,అల్తాఫ్, సోపి, చక్రి,పూల్‌సింగ్, శంకర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కవి డాక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డిని కలిసిన గుండం మోహన్‌రెడ్డి

**నర్సాపూర్, ఆగస్టు 10.ప్రభాతవార్త:** తెలంగాణ శాసన మండలి చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శిగా నియామకమై విధి నిర్వహణలో చేరిన ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డిని శాసన మండలిలోని ఆయన కార్యాలయంలో తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి అబినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగాప్రము ఖ కవి డాక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి రచించిన ఊహాల వేదిక ఆధునిక కవిత్వ విమర్శఅనే సాహిత్య పుస్తకాన్ని శాసన మండలిలోని ఆయన కార్యాలయంలో తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డికి బహుకరించారు. ఈసందర్బంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కవి నర్సింహ్మారెడ్డి ఎక్కడ పని చేసినా ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యల సాధనలో ముం దుండి తన హోదాను మరిచి సామాన్యునిగా ప్రజలతో మమేకమై పరిపాలన రంగంలో అగ్రగామిగా నిలిచాడని ఆయన సేవలను కొని యాడారు. 62 మంది కవుల కవిత్వం పై ఆధునిక కవిత్వ విమర్శ చేసి న ఊహాల వేదిక పరిశోధనా గ్రంథాన్ని తనకు బహుకరించినందులకు నర్సింహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



కవి డాక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డిని కలిసి అభినందనలు తెలియజేస్తున్న గుండం మోహన్‌రెడ్డి

## వాగులోకి దూకి వ్యక్తి ఆత్మహత్య

**మిరుదొడ్డి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మిరుదొడ్డి శివారులోని ప్రవహించే కూడవెల్లి వాగుపై నిర్మించిన రోడ్డు బ్రిడ్జిపై నుంచి వ్యక్తి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ, ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణానికి చెందిన గంగిశెట్టి రాజేష్ గత కొద్ది రోజులుగా కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో గొడవ పెట్టుకుని గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. సమీప బంధువైన మల్లుపల్లి గ్రామానికి చెందిన బాలరాజుకు ఫోన్ చేసి తాను మిరుదొడ్డి శివారులోని వాగు వద్ద ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నానని తెలపడంతో బాలరాజు వెతుకుంటూ బ్రిడ్జి వద్దకు రాగా అతని చూసి రోడ్డపై బ్రిడ్జిపై నుంచి కూడవెల్లి వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. గత ఈతగాళ్ల సాయంతో వాగులో నుంచి శవాన్ని బయటకు తీసినట్లు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## మండలంలో గృహలక్ష్మికి 1149 దరఖాస్తులు

**మునిపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టడం, గురువారం ధరఖాస్తులకు చివరి రోజు కావడంతో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పేదలు పెద్ద సంఖ్యలో ధరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 1149 మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయా గ్రామాల నుంచి ప్రజలు ధరఖాస్తులు చేసుకునేందుకు మండల కేంద్రానికి చేరుకోవడంతో మునిపల్లిలోని మీ-సేవా కేంద్రాలు, మండల పరిషత్ కార్యాలయాలు ప్రజలతో కిక్కిరిసి పోయాయి.

## కడుపునొప్పి బరించలేక వివాహిత ఆత్మహత్య

**అక్కన్నపేట, ఆగస్టు10, ప్రభాతవార్త** కడుపునొప్పి బరించలేక వివాహిత గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కపూర్‌నాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పూసలతండాలో చోటు చేసుకుంది. ఎస్ఐ తాంద్ర వివేక్ తెలిపిన వివరాల ప్రాకారం బడవత్ పార్వతి(19)కి ఆరు నెలల క్రితం వివాహం జరిగిందని, పెళ్ల యిన నుండి కడుపునొప్పితో పాటు కిడ్నీ నొప్పితో బాదపడుతుండగా తన తండ్రి చెట్ల మందులు పోసేవాడని ఎన్ని మందులు పోసినా నొప్పి పోకపోవడంతో రెండు రోజుల క్రితం గడ్డిమందు తాగగా కుటుంబ సభ్యులు చికిత్స నిమ్మిత్తం వరంగల్‌లోని ఎమ్‌జిఎమ్ ఆసుపత్రికి తీసుకెల్లగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయంపై మృతురాలి తండ్రి బడవత్ భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలి

**-ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య**

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు10, ప్రభాతవార్త** ప్రభుత్వం 2కోట్ల25లక్షల వ్యయంతో హుస్నాబాద్‌లో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో మౌళిక వసతులు కల్పించి ఆ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య డిమాండ్ చేశారు. గురువారం రోజున కళాశాల ఎదుట మాట్లాడుతూ గత మూడు నెలల క్రితమే మంత్రి కేటీఆర్ ప్రారంబించిన ఈ కళాశాల భవనంలో ఇప్పటి వరకు నీరు, కరెంట్ లాంటివి లేవని వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించి భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, రాజేష్, చరణ్, అంజిరెడ్డి, రాహుల్, శివ ఉన్నారు.

## యాదగిరిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**ములుగు, ఆగస్టు 10 (ప్రభాతవార్త):** ములుగు మండల పరిధిలోని మామిడ్యాల గ్రామంలో కోడూరు యాదగిరిరెడ్డి గ్రామ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం తుర్కపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన యాదగిరిరెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి వారు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జుబేర్‌పాషా, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు పాలొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

## హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, ఆగస్టు10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొమ్మిదో విడత హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు సాయి భగవాన్ కాలనీ, 13వ వార్డు బసవేశ్వర కాలనీలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు మున్సిపల్ చైర్మన్ టీపీఆర్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హరితహారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడంతో పాటు ఖాళీ స్థలాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వ్యాప్తంగా ప్రతి కాలనీలో హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, బోయినిన బాలరాజు, లావణ్య, శశిధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

# వేదాలు వల్లిస్తున్న దెయ్యాలు?

**నీతులు చెబుతున్న అవినీతిపరులు : ఎంపీపీ ఈర్ల దేవానంద్**



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ ఈర్ల దేవానంద్

**అమీన్‌నూర్, ఆగస్టు10 ప్రభాతవార్త:** యదేచ్ఛగా సర్కారీ భూములు కబ్జా చేస్తున్న అవినీతి పరులు తమపై కబ్జా ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని అమీన్‌పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్ అన్నారు. పటేల్ గూడ సర్వే నెంబర్ 12లో జరుగుతున్న ప్రభుత్వ స్థలాల కబ్జాలపై అమీన్‌పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్, పటేల్ గూడ గ్రామ సర్పంచి ఈర్ల నీతీషా శ్రీకాంత్‌లు ఘాటుగా స్పందించారు. కొందరు వ్యక్తులు సర్వే నెంబర్ 12లో దాదాపు 1,500 గజాల ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేసి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామ పంచాయతీ నుండి పలుమార్లు రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాదారులకు నోటీసులు జారీ చేసి కబ్జాలను అరికట్టడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై కొందరు కబ్జాదారులు రాద్ధాంతం చేస్తూ వారి అక్కసును వెళ్లగక్కుతూ తమపై వ్యక్తిగతంగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూసుకోవడం తమ బాధ్యతగా భావిస్తామన్నారు. కబ్జాదారులపై భూ కబ్జా కేసులు నమోదయ్యాయని, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని మీడియా ముఖ్యంగా అధికారులను కోరారు.

## ప్లాస్టిక్ రహిత సిద్దిపేటగా తీర్చిదిద్దుకుందాం

**మాజీ మున్సిపల్ రాజనర్సు**



తడి, పొడి, చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ పాలక వర్గం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు ప్రతి నిత్యం మున్సిపల్ పాలకవర్గం, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమలో భాగంగా గురువారం పట్టణ మున్సిపల్‌లోని 36వ వార్డులో మురికి కాల్వల్లో, రోడ్లకు ఇరువైపుల పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, చెత్త, చెదారాన్ని ఏరివేసి వార్డు ప్రజలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని, ప్లాస్టిక్ వస్తువులు, చెత్త, చెదారాన్ని మురికి కాల్వల్లో, రోడ్లపై వేయొద్దని అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సిద్దిపేటగా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే ప్రాణాంతకరమైన వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. హరిత హారంలో మొక్కలు నాటి ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేట సాధ్యమవుతుందన్నారు. చెత్త, చెదారాన్ని, ప్లాస్టిక్ వస్తువులను ఇంటి పక్కకు ఖాళీగా ఉన్న స్థలాల్లో పడేయొద్దన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాగర్జునరెడ్డి, ఉదర జయ వెంకట్‌రెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్, బర్ల మల్లికార్జున్, నాయిని చంద్రం, నాయకం లక్ష్మణ్, ప్రవీణ్, అరవింద్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, వినోద్‌గౌడ్, సాయన్నగారి సుందర్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు గూడాల శ్రీకాంత్‌గౌడ్, వంగ తిరుమల్‌రెడ్డి, కాటం రఘురామ్, ఉదర ప్రవీణ్‌రెడ్డి, సాకి అనంద్, మొయిజ్, ఉదమ మణిదీప్‌రెడ్డి, కమిషన్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపిపి

**హుస్నాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త** హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డలో గురువారం రోజున తీజ్ ఉత్సవాలను గ్రామ సర్పంచ్ లావుడ్య స్వరూపలింగానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకకు ఎంపిపి లకావత్ మానససుభాష్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో గిరిజన యువతులు సాంప్రదాయ దుస్తులు దరించి ఉత్సవాలు నిర్వహించుకున్నారు.





టేక్మాల్ మండల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## తూతూ మంత్రంగా టేక్మాల్ మండల సర్వసభ్య సమావేశం

**టేక్మాల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మూడు నెలలకో మారు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం అధికారుల ఆలసత్వం ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం తోడై తూ తూ మంత్రంగా కొనసాగింది. గురువారం నిర్వహించిన టేక్మాల్ ఎంపిపి సమావేశానికి అధ్యక్షురాలు చింత స్వప్న అధ్యక్షత వహించారు. మండలంలో 29 పంచాయితీలున్నాయి అందులో 10మంది సర్పంచ్‌లు, 10 మంది ఎంపిటీసీలకు 6 ఎంపిటీసీలతో సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరత అధికారుల తీరు అస్తవ్యస్తంగా ఉందని లీకేజిలు ఏర్పడి మురికి సరాఫరా అవుతున్న నిర్లక్ష్యంగా ఉన్నారని ఎంపిపి అధ్యక్షురాలు మండల ఎఈ సాయికృష్ణపై మండిపడ్డారు. వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. టేక్మాల్ పంతులు చెరువులో నిర్మాణంలో నాణ్యత లోపించడంపై ఎంపిటీసీ నిమ్మవాణి, మండల కో అప్షన్ మజర్‌లు ఇరిగేషన్ ఎఈ ప్రణీతపై మండిపడ్డారు. ఎఈ మాట్లాడుతూ నోటీసులు జారీ చేసి కూలిపోయిన పనులను తిరిగి నాణ్య తతో నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళ సంఘాల దగ్గర వెలుగు సీసీలు డబ్బులు వసులు చేస్తూన్నరని నిమ్మ వాణీ వెలుగు ఎపియం రామక్రిష్ణను నిలదీశారు. డబ్బులు వసులు చేసిన విషయంపై విచారణ చేసి చర్య తీసకుంటామన్నారు. విద్యుత్ లేన్‌మైన్ రాత్రి అందుబాటులో ఉండడం లేదని ఎఈ ఉదయ్ భాస్కర్‌ను టేక్మాల్ సర్పంచ్ సుప్రజ నిలదీశారు. ప్రజా సమస్య పరిష్కరంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం చూపడంతో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేస్తాయని మండల ప్రజలు మండి పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి, తహాశీల్దార్ మల్లయ్య, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, అయా శృఖల అధికారులు పాల్గొన్నారు.

## శేరికుంటకు గండి నీరంత వృథా.. వృథా..



తూము వద్ద గండి పడి నీరంత వృధాగా పోతున్న దృశ్యం

**టేక్మాల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని ఎలకుర్తి గ్రామ పంచాయితీలోని మధిర శేరిపల్లి గ్రామంలోని శేరికుంటకు తూము వద్ద పెద్ద గండి పడి నీరంత వృధా పోతుంది. దీంతో నిండుకున్న కుంట వద్ద గ్రామస్తులు గండి మూసేందుకు ప్రయత్నలు చేశారు. అయిన ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ కుర్తి శ్వేత శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గండి పడ్డ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు తెలిపామన్నారు. సంబంధీత అధికారులు స్పందించి కట్ట వద్ద పడ్డ బుంగను పూడ్చే విధంగా మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## సమస్యలను పరిష్కరిస్తామని హామి చేసిన అధికారులు



రోడ్డు నిర్మాణంలోని సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు సూచిస్తున్న ఆర్అండ్‌బి అధికారులు

**రామచంద్రాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో రేడియల్ రోడ్డు నిర్మాణంలో నెలకొన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ విభాగం అధికారులు గురువారం ప్రజలకు హామి చేశారు. రేడియల్ రోడ్డు నిర్మాణంతో అస్థవ్యస్థంగా మారిన రహదారులను, పగిలిన పైప్‌లైన్‌లు, అధ్వానంగా మారిన మురుగు నీటి వ్యవస్థతో ప్రజలు అవస్థలు పడుతుండటంతో మున్సిల్ వైస్ చైర్మన్ బి రాములు గౌడ్, స్థానిక కౌన్సిలర్ శంషాబాద్ రాజుల దృష్టికి తీసుకుపోగా విషయాన్ని ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోవడంతో స్పందించిన ఉన్నతాధికారులు గురువారం ఆర్అండ్‌బి అధికారులను గ్రామానికి పంపి సమస్య పరిష్కారానికై రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ రాజు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

**హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు10, ప్రభాతవార్త** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ తోట మహేష్ తెలిపిన వివరాల ప్రకారం పోగుల రాజశేఖర్ (27) మెకానిక్‌గా పని చేసుకుంటూ జీవించేవాడని బుధవారం రాత్రి ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాదను బరించలేక ఇంట్లోనే ఉరి పోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రాజశేఖర్ తల్లి భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

## వివిధ కారణాలతో పలువురు మృతి

**దుబ్బాక, (అక్బర్ పేట భూంపల్లి), ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. దుబ్బాక కేంద్రంలోని రంఘరోల్ల శ్రీకాంత్ గౌడ్ (30) కూలి పని చేసుకుంటు జీవించే వాడు గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని దుబ్బాక ఎస్ఐ గంగారాజు తెలిపారు. ఇది ఇలా ఉండగా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని నగరం స్టేజ్ వద్ద ఎక్స్ఎల్ ను ట్రాక్టర్ ఢీ కోట్టడంతో తోటామిద రజిత అక్కడికక్కడే మృతి చెందింది. (28) భర్త స్వామి వీరి స్వగ్రామామైన నిజాంపేట మండలం తిప్పనగుల్ల గ్రామం నుండి భర్త స్వామి తో కలిసి దుబ్బాక మండలం ఆకారం వస్తున్న క్రామంలో ఎక్స్ఎల్‌ను వెనుక నుండి ట్రాక్టర్ ఢీ కోట్టడంతో రజిత మృతి చేందడం జరిగింది. అలాగే మోతె గ్రామంలో చెపల వేటకు వెళ్లిన గోడుగు చంద్ర మౌళి (31) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చేందడాని ఎస్ఐ భూవనేశ్వరావు తెలిపారు.

# మత్తులో.. చిత్తు..

**ఖేడ్ నియోజకవర్గంలో ఏరులై పారుతున్న మద్యం**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు**

**చెడు వ్యాసనాలకు బానిసలవుతున్న యువత**

**నారాయణఖేడ్, కల్హేర్, మనూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మద్యం మత్తులో యువత చిత్తవుతున్నారు. తల్లిదండ్రులు ఇకనైనా మేల్కొనకపోతే ఆశలు ఆడియాశలయ్యే అవకాశాలు లేకపోలేదు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఖేడ్, మనూరు, సిర్గాపూర్, నాగల్‌గిద్దా, కంగ్టి, నిజాంపేట, కల్హేర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో యథేచ్ఛగా కొనసాగుతున్న బెల్టుషాపుల వల్ల పదుల వయసు కూడా దాటని యువత దానికి బానిసలై తమ బతుకులను ఆదోపాలు చేసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో నూతనంగా అనేకంగా బెల్టుషాపులు కిరాణాకొట్టులో, టీ కోట్టుల్లో మద్యం అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల కొరకు కాస్త ఆలోచించి పేదదారి పట్టకుండా అడ్డుకట్ట వేయాలి. మత్తులో మన కూమారుడు లేడులే, మనకు ఎందుకంటే అని తల్లిదండ్రులు అను కోవచ్చు. మీ కుమారుడు బయటికి వెళ్లి ఏం చేస్తున్నాడో తెలుసా., యుక్త వయ సులోని చెడు స్నేహలతో జీవితమంటే ఇదేననే తరహాలో ఎంజాయ్ చేస్తూ, మద్యం తాగుతూ మెరుపు వేగంతో వాహనాలను నడుపుతున్నారు. తల్లిదండ్రులు లేమోనా కుమారుడు ఇంజినీర్ అవుతాడేమో, ఐపీఎస్ అవుతాడో అని కలలు కలలుగానే మార్చే రోజు రాకముందే తల్లిదండ్రులు మేల్కోండి. పిల్లల భవిష్యత్తు కొరకై ఆలోచించి వాళ్ల సన్మార్గంలో నడిచేవిధంగా భాధ్యత మీపైన ఉంది. కుమారులు మత్తుకు బానిసలై జీవితాన్ని కోల్పోక ముందే వారి బంగారు భవిష్యత్తుకై ఓ కన్నెయ్యండి.. యువత వ్యసనాలతో పడి వారి భవిష్యత్తును చేతులారా నాశనం, చేసుకుంటున్నారు. దీనికి తోడు గ్రామాల్లో పిక్చర్ విడిగా ఇప్పుడు వేలవడం కూడా ఓ కారణమేనని, మండలంలో వెలుస్తున్న బెల్టుషాపులను నియంత్రించాల్సిన అవసరం ఉందని వారి తల్లిదండ్రులు, మేధావులు, ప్రజలు అబిప్రాయపడుతున్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బెజ్జంకి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** సైబర్ మోసాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..అప్రమత్తతతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్టవేయవచ్చునని ఎస్ఐ జి.నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం అయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరుగు విధానం పట్ల అవగాహనతో ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయమాటలతో డబ్బు అశ చూపి,బెదిరించడం అనే రెండు అంశాల పై సైబర్ నేరాలు పాల్పడుతున్నారని తెలిపారు. ఒక వ్యక్తికి ఏదైనా అశ చూపించి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని అతని నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేయడం జరుగుతుందన్నారు. వ్యక్తికి సంబంధించిన బ్యాంకు ఖాతా, పాన్ కార్డు, ఇతర ఖాతాలు బ్లాక్ అవుతుందని భయపెట్టి వారి నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకొని సైబర్ నేరం చేస్తున్నారని తెలిపారు. ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930, డయల్ 100కు కాల్ చేసి పొగొట్టుకునన డబ్బులను చాలా వరకు తిరిగి పొందేలా చేయవచ్చని తెలిపారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మొద్దన్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వొద్దన్నారు. మండల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా జాగ్రత్తపడాలన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**మిరుదొడ్డి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. భూంపల్లి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మోతే గ్రామానికి చెందిన గొడుగు చంద్రమౌళి ముదిరాజ్ ఉదయం ఉరవాణి కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లినట్లు తెలిసింది. మధ్యహ్నాం వరకు రాకపోవడంతో భార్య పద్మ అందోళన చెంది కొడుకుతో కలిసి వెతకగా ఉరవాణికుంటలో చేపలు పట్టినట్లు స్థానికులు తెలుపగా కుంట వద్దకు వలస సంచి ఉన్నట్లు తెలిపారు. నీటిలో మునిగి చంద్రమౌళి ఊపిరాడక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల సాయంతో కుంట నుంచి చంద్రమౌళి మృతదేహాన్ని బయటకు తీసినట్లు తెలిపారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భువనేశ్వర్‌రావు తెలిపారు.

## ఉపాధ్యాయులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకరావాలి

**పిఆర్‌టియూ జిల్లా గౌరవాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి**



టిఎస్‌పిఆర్‌టీయు సభ్యత్వం అందిస్తున్న నాయకులు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** 317 జీవో ద్వారా వివిధ జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకరావాలని టిఎస్‌పిఆర్‌టియూ జిల్లా గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం టిఎస్ పిఆర్‌టియూ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బండచర్లపల్లి, రాఘవపూర్, కేజీబీవీ, మాచాపూర్, చింతమడక, సీతారంపల్లి, ఇర్కోడ్ మోడల్ తదితర ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పిఆర్‌టియూ సభ్యత్వాలు సేకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియూలో సభ్యత్వాలు తీసుకోవడానికి ఉపాధ్యాయులు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఐఆర్ 30 శాతను వెంటనే ప్రకటించాలన్నారు. పిఆర్‌సి కమిటీని ఏర్పాటు చేసి వెంటనే ప్రకటించాలన్నారు. బదిలీలు, పదోన్నతులు, మోడల్ స్కూల్ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అసోసి యేట్ అధ్యక్షులు అస లక్ష్మణ్, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు జి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, షాద జైపాల్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు. అలాగే పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం అధ్వర్యంలో దూల్‌మిట్ట మండలం బైరన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి సభ్యత్వాలు సేకరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్, మద్దూరు మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయాలి

**-బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్**

**మెదక్ రూరల్, ఆగస్టు10 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడేది బీజేపీ పార్టీయే అని, అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయాలని, గృహలక్ష్మీ పథకం క్రింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని గురువారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో నిర్వహించిన మహాధర్నాలో ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా పిల్లికొట్టాల్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు వద్దకు వేలాది మంది కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాధర్నాలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించకుండా కేసీఆర్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఎంతో మంది ప్రాణ త్యాగాలతో వచ్చిన తెలం గాణలో గద్దెనెక్కిన కేసీఆర్ హామీలు అన్నింటినీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. రైతులపై అంత ప్రేమే ఉంటే తెలంగాణ రైతాంగానికి ఎరువులు ఉచితంగా ఇవ్వాలన్నారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాల్లోని అభివృద్ధి చూపిస్తూ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందిందని గప్పాలు కొడుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా రైతులు ఇంత దీన స్థితిలో లేరన్నారు. 2018లో మొదలుపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాలేదన్నారు. పూర్తయిన వాటిలో ప్రజలకు అందజేసింది 10 శాతమే అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా 3 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణాలకు సహాయం అందిస్తే, కేసీఆర్ రాష్ట్రంలో 30 వేల ఇండ్లు కూడా పూర్తి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ దందా ఏరులై పారుతుందన్నారు. ప్రజలందరూ ఈ విషయాలన్నింటినీ గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ కిట్‌లో 6 వేల రూపాయలు, ఆసరా పింఛన్లలో 1800 రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఈ తొమ్మిదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని లెక్కలన్నీ శ్వేతపత్రంపై విడుదలచేయాల న్నారు. ఈ మహాధర్నాలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, అధికార ప్రతినిధి నందు జనార్ధన్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీజేపీలో చేరిన నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్**

బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పార్టీ కండువా కప్పి నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌ను బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పాటుపడే పార్టీ బీజేపీ అని, బీజేపీలో ఈటెల రాజేందర్ సమక్షంలో చేరడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో పార్టీ బీజేపీ అభివృద్ధికి అహర్నిషలు కష్టపడతానన్నారు.



108 నూతన వాహనాన్ని ప్రారంభిస్తున్న జోగిపేట సిఐ నాగరాజు

## 108 సేవల ద్వారా ఎంతోమందికి ప్రాణదానం

**జోగిపేట సిఐ నాగరాజు**

**జోగిపేట, ఆగస్టు10, ప్రభాతవార్త:** అత్యవసర సమయాలల్లో 108 ద్వారా అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని జోగిపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు అన్నారు. గురువాంనాడు జోగిపేటలోని సర్కిల్ కార్యాలయం లో 108నూతన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రోడ్డు ప్రమాదాల సందర్భంలో ఈ సేవలు చాలా విలువైనవని, వీటి ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడబడ్డాయని అన్నారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ఆ విషయంలో చొరవతీసుకోవడానికి చాలామంది వెనకడుగు వేసేవారని, కానీ 108 సేవలు అందుబాటులోకి వచ్చాక అలాంటి పరిస్థితులు తొలగిపోయాయని తెలిపారు. తమ సర్కిల్ పరిధిలో ఈ సేవలు చాలా సమర్థవంతంగా అందించబడుతున్నాయని ఆయన 108 సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఎస్ఐ గైబప్ప, 108 సిబ్బంది క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల గుడువు పెంచాలి : సిపిఐ



గృహలక్ష్మి దరఖాస్తులు గడువు పెంచాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

**కంది, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గృహ లక్ష్మి పథకంలో ధరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం గడువును పెంచాలని సిపిఐ మండల సమితి నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కందిలోని రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్ మల్లయ్యకు సిపిఐ నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎంఎ ఖాజా మాట్లాడుతూ ధరఖాస్తుల కొరకు గడువును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి గడువును పెంచకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమానికి పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎండి జాంగీర్, శంకర్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించి జాయింట్ డైరెక్టర్



మోడల్ స్కూల్‌ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి

**రామచంద్రావుం, ఆగస్టు 10, ప్రభాతవవార్త:** మండలంలోని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్‌ను రాష్ట్ర మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ పాల దుగు సరోజినీ దేవి సందర్శించారు. విద్యార్థుల అకాడమిక్ పనితీరును మెరుగుపర్చేందుకు, మోడల్ స్కూల్స్ ప్రతిష్టను కాపాడేందుకు పాటించాల్సిన పద్దతులు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాం ప్రసాద్, ఇంచార్జి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉమ్మడి పుల్కల్ మండలంలో...**



పాఠశాలను సందర్శించిన సరోజిని దేవి

**పుల్కల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని తెలంగాణ ఆదర్వ పాఠశాల, కళాశాల, బస్వాపూర్, పుల్కల్ గ్రామాల్లోని మోడల్ పాఠశాలలను మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి, ఏఎంఓ శిరీష్‌లు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులతో పలు విషయాలపై ఆరా తీశారు. విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. మాతృభాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పలు సూచనలు చేశారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన పులిమామిడి రాజు

**సంగారెడ్డి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కుమారుడిని కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డిని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు పరామర్శించారు గురువారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే నివాస గృహానికి చేరుకుని ఎమ్మెల్యేను పరామర్శించి కుటుం సభ్యులకు మనోధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాసనపల్లి నారాయణ, పిఎంఆర్ యువసేన నాయకులు ఉన్నారు.

## మంత్రి దృష్టికి చెరుకు రైతు సమస్యలు

**జహీరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలో కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకును తోలిన చెరుకు రైతుల సమస్యలను గురువారం బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దృష్టికి తీసుకుపోయారు. చెరుకు రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేలా తగు చర్యలు తీసు కోవాలని వినతి చేసినట్లు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు. చెరుకు రైతుల బకాయిలు, కార్మికుల వేతనాలు పూర్తిగా ఇప్పించేలా యాజమాన్యంపై వత్తిడి తేవాలని వినతి చేశానన్నారు. రానున్న సీజన్‌లో కర్మాగారంలో చెరుకును గాను గాడించేలా యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని వివరించినట్లు పేర్కొన్నారు. రైతు సమస్యలు విన్న మంత్రి హరీష్‌రావు చల్లించి పోయి వెంటనే సమస్యలు పరిష్కారం అయేలా చర్యలు తీసుకుంటానని హామి చేసినట్లు ఢిల్లీ వసంత్ వివరించారు.



చెరుకు రైతు సమస్యలను మంత్రి హరీష్‌రావు దృష్టికి తెస్తున్న ఢిల్లీ వసంత్

**బ్రాండ్ అంబాసిడర్‌గా నటుడు మురళీ శర్మ**

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న హెల్త్‌కేర్ టాక్నాలజీ స్టార్టప్ సురక్ష క్యూఆర్ తన బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటుడు మురళీ శర్మను నియమిచింది. నటుడు వివిధ ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ ఛానెళ్లలో అభివృద్ధి చెందుతున్న సురక్ష క్యూఆర్ బ్రాండ్‌ను కీఫేస్‌గా ప్రాతినిధ్యం వహించనున్నారు. సురక్ష క్యూఆర్ సమీప భవిష్యత్తులో మార్కెటింగ్ ఔట్‌రీచ్ ఈవెంట్లు మరియు ఇతర ప్రచార కార్యకలాపాల కోసం మురళీ శర్మతో కలిసి పనిచేస్తుంది.

## అధికార బీఆర్ఎస్‌పై బీజేపీ పోరాటం
# మెదక్ జిల్లా నుంచే ప్రారంభం

**స్పష్టం చేసిన బీజేపీ నేతలు గోపి, రఘువీరారెడ్డి**

**కొల్చారం, ఆగస్టు10 ప్రభాతవార్త:** అధికార బీఆర్ఎస్ పార్టీపై పోరాటం మెదక్ జిల్లా నుంచే ప్రారంభించామని, బీజేపీ పార్టీ అంటే బీఆర్ఎస్ పార్టీకి వెన్నులో చలి పుడుతుందని బీజేపీ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు సింగాయిపల్లి గోపి, రఘువీరారెడ్డి, మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్‌లు అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మెదక్ పర్యటన నేపథ్యంలో కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోని టీ జంక్షన్ వద్ద బీజేపీ నేతలు మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్‌కు పాతూరి దయాకర్‌గౌడ్ పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈటెల రాజేందర్ రాకతో పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ ప్రాంతం జయహో బీజేపీ నినాదాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గోపి, రఘువీరారెడ్డిలు మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ ప్రభుత్వంపై బీజేపీ పోరాటం మెదక్ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు గొల్ల మురళీధర్ యాదవ్, కొల్చారం మండల నాయకులు చౌరిగారి భాస్కర్, హరీష్, తిమ్మన్నగారి సాకేత్, రాజేందర్‌గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న మండల బీజేపీ నాయకులు

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

**బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు**

**మునిపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులపై ఉందని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం మండలంలోని అంతరం గ్రామంలో యువతతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శంకర్, గ్రామ బిఆర్ఎస్ కమిటి అధ్యక్షులు ఎల్లయ్య, యువత అధ్యక్షులు ఆనంద్‌రావులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయని సంక్షేమ పథకాలను భారత దేశంలోని ఒక్క తెలంగాణలోనే అమలు చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రౌండ్ ద క్లాక్‌గా వ్యసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా, రైతు బంధు, రైతు భీమా, ఆరోగ్యపరమైన సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ నియోజకవర్గంలో కొనసాగిస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ యువ నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడితే విజయం తథ్యం : ప్రిన్సిపాల్ రాంప్రసాద్




డ్యాన్స్‌లు చేస్తున్న విద్యార్థినులు

**రామచంద్రాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రణాళిక బద్ధంగా, క్రమ శిక్షణతో విద్యను అర్జిస్తే విజయం తథ్యమని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం రాం ప్రసాద్ సూచించారు. ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యను అందుకునేందుకు చేరిన విద్యార్థులను ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం (ఫ్రెషర్స్ డే) పలికారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలతో విద్యార్థులకు స్వాగతం పలికారు. కళాశాలలో విద్యను అందుకున్న అనేకులు దేశ విదేశాల్లో వివిధ ముఖ్యమైన కోర్సులను అందుకుని మంచి స్థాయిలో స్థిరపడ్డారని కళాశాల ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సందడిగా మారిన తహశీల్దార్ కార్యాలయం



గృహలక్ష్మీ దరఖాస్తుదారులతో సందడిగా మారిన తహశీల్దార్ కార్యాలయం

**కొల్చారం, ఆగస్టు10 ప్రభాతవార్త:** గృహలక్ష్మీ పథకంతో కొల్చారం మండలంలో పండగ వాతావరణం నెలకొంది. దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం మూడు రోజులే గడువు విధించడంతో లబ్ధిదారులు మీసేవ, తహశీల్దార్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గత రెండు రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలు గృహలక్ష్మీ దరఖాస్తుదారులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది గురువారం దరఖాస్తు చేసుకోవడానికి చివరి రోజు కావడంతో గృహలక్ష్మీ దరఖాస్తుదారులతో కొల్చారం తహశీల్దార్ కార్యాలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా మాట్లాడుతూ గృహలక్ష్మీ దరఖా స్తుదారులు ఆందోళన చెందవద్దని, దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆదాయ, కుల, నివాస ధృవపత్రాలు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తు చేసుకున్న వెంబడే ఇస్తున్నామని అన్నారు. గురువారంతో గడువు ముగియడంతో ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి దరఖాస్తు చేసుకున్నారు.

## మండలంలో గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ

**కంగ్టి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెంది న ప్రజలు గృహ లక్ష్మి పథకంలో గురువారం ధరఖాస్తులు చేసుకున్నారు. ఇండ్ల స్థలాలు ఉండి ఇల్లు కట్టుకునేందుకు ధరఖాస్తులు చేసుకున్నారు. గత కొంత కాలంగా ఇండ్లు కుట్టుకునేందుకు ఆర్థిక స్థోమత లేక పరే షాన్‌గా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంలో ఒక వరంలాంటిది కావడంతో మండలం లోని ఆయా గ్రామల్లోని పేదలు పెద్ద సంఖ్యలో ధరఖాస్తులు చేసుకోగా ఎంపిడిఓ ముజఫరోద్దిన్, సీనియర్ అసిస్టెంట్ ధనరాజ్‌లు ప్రజ ల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు.

## హెల్త్ సెంటర్ భవనానికి భూమి పూజ

**సంగారెడ్డి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** సంగారెడ్డి మండల పరిదిలోని ఫసల్వాది గ్రామంలో నూతనంగా గ్రామ హెల్త్‌సెంటర్ భవన నిర్మాణాం కొరకు గ్రామ సర్పంచ్ పట్నం నిర్మాల దేవి భూమి పూజ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి ఉండి భవనం పనులు తొందరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డీసీసీ బీ వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా, డాక్టరు అర్చన, సెక్రటరీ రాజలింగం, ఏపీఎం వెంకటేష్, ఎ.ఎం.సీ డైరెక్టర్ చింతల సాయన్న, మత్స్యకార శాఖ అధ్యక్షులు వెంకటేశం, వార్డు మెంబర్లు డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మిట్టపల్లి జట్టు విజయం

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించిన మాజీ చైర్మన్**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న కెసిఆర్ ట్రోఫీ సీజన్-3లో భాగంగా గురువారం మిట్టపల్లి వర్సెస్ ముండ్రాయి గ్రామాల జట్లు తలపడ్డాయి. హోరా హోరీగా సాగిన మ్యాచ్‌లో మిట్టపల్లి జట్టు విజయం సాధించింది. దీంతో సతీష్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్, ట్రోఫీ నిర్వహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్న దృశ్యం



బిసి బంధు చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. దేశంలోనే మరే రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలను సిఎం కేసిఆర్ సృష్టించి ప్రజలకు అందిస్తూ అందరి ముఖ్యమంత్రిగా వర్ధిల్లుతున్నారని కొనియాడారు. గురువారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి, ఎంబీసి కులవృత్తులు చేసుకునే వారికి చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులకు, మైనార్టీలకు, బిసిలకు బంధులను అమలు చేసి వారు ఆర్థికంగా స్థిరపడేందుకు పథకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జయదేవ్, మున్సిపల్ కమీషనర్ మల్లారెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెం టా రెడ్డి, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వ ప్న భాస్కర్, అరుణ విజయమోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మచ్చేందర్ బిఆర్ఎస్ నాయకులు మంకాల్ సుభాష్, గుండప్ప, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, తట్టు నారాయణ, సయ్యద్ మోహియొద్దిన్, రాములు నేత, కుతుబుద్దీన్, ఆయా శాఖల అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## చిన్నశంకరంపేట తహసీల్దార్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట తహసీల్దార్‌గా చంద్రశేఖర్‌రడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా బైంసా నుండి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. గత కొన్ని నెలలుగా మహేందర్‌గౌడ్ ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు సేవలు అందించేందుకు ముందుం టానని అన్నారు.

## గుంతలు తీస్తున్నారు... సూచికలు మరుస్తున్నారు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండల పరిధి చెన్నాయిపల్లి నుండి మదూర్ వెళ్లే రహదారి పక్కన ఫైబర్ కేబుల్ కోసం గుత్తేదారుడు గుంతలను తీయిస్తున్నాడు. కానీ అక్కడ ఏలాంటి ప్రమాద సూచికలను ఏర్పాటు చేయించలేదు. దీంతో రాత్రి వేళలో వాహనదారులు ఈ రహదారి వెంట ప్రయాణిస్తూ అదమరిస్తే ప్రమాదం బారిన పడకుండా ఉండలేరు. గుంతల వద్ద సూచికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఇదే రహదారి వెంట రెండు మూడు గుంతలకు పైగా ఉన్నాయి. ప్రమా దాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వివిధ గ్రామాల ప్రజల ప్రశ్నిస్తున్నారు.



మదూర్-చెన్నాయిపల్లి రహదారి ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న గుంత

# గజ్వేల్ కాంగ్రెస్‌లో కుమ్ములాట

**ఘర్షణకు దిగిన ఇరు వర్గాలు.. గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**



దాడులు చేసుకుంటున్న ఇరువర్గాల నాయకులు

**గజ్వేల్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):** గజ్వేల్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరుకోగా ఇరువర్గాలకు చెందిన నాయకులు బండ బూతులు తిట్టుకుంటూ ఒకరికొకరు చొక్కాలు పట్టుకొని చింపుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. గజ్వేల్ పట్టణంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి మెదక్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యే పిసి. విశ్వనాథ్ విచ్చేయడంతో ప్రజ్ఞాపూర్‌లోని హరిత రెస్టారెంట్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు హాజరై పిసి. విశ్వనాథ్‌కు స్వాగతం పలికి సమావేశానికి తరలించే ఏర్పాట్లలో ఉన్నారు. కార్యకర్తల సమావేశం ఉందని ముందుగానే సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బండారు శ్రీకాంత్‌రావు, పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డిలు తమ అనుచరులతో స్వాగతం పలికేందుకు హరిత రెస్టారెంట్‌లో ఉన్నారు. రెస్టారెంట్ బయట తూంకుంట నర్సా రెడ్డి అనుచరులు, జశ్వంత్‌రెడ్డి అనుచరుల మధ్య మాటామాటా పెరిగి బూతు పురానానికి దిగారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దాడిలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి బండారు శ్రీకాంత్‌రావుకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనతో గజ్వేల్ కాంగ్రెస్‌లో ఇన్నాళ్ళు నివురుగప్పిన నిప్పులా ఉన్న గ్రూపు రాజకీయాలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి. నర్సా రెడ్డి తనపై కావాలనే దాడి చేయించారని, అతని గూండా రాజకీయాలను సహించేదిలేదని రాష్ట్ర ప్రచార కార్యదర్శి బండారు శ్రీకాంత్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలకు కారణం నర్సా రెడ్డి అని, గతంలో నర్సా రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోలేదా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కోవర్టులుగా పనిచేసేది ఎవరో అందరికీ తెలుసన్నారు. సంఘటన జరిగిన అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బండారు శ్రీకాంత్‌రావు, పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బతుల మమతారెడ్డి, తీగుల్ గ్రామ సర్పంచ్ భానుప్రకాశ్‌రావు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి మహ్మద్ అజ్గర్, కృష్ణారెడ్డి, దేవేందర్ తదితరులు గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ జాన్‌రెడ్డికి తూంకుంట నర్సా రెడ్డితో పాటు అతని అనుచరులపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.

## నర్సారెడ్డికి ప్రజలలో ఆదరణ లేదు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డికి నియోజకవర్గ ప్రజలలో ఆదరణ కరువైందని పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి విమర్శించారు. తూంకుంట నర్సా రెడ్డి అనుచరులు నాతో పాటు అనుచరులపై దాడి చేయడం సరైంది కాదన్నారు. రౌడీయిజం, గూండాయిజం చేస్తూ కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీలో నర్సా రెడ్డి చీడ పురుగులా తయారయ్యాడని అన్నారు. కార్యకర్తలను తనపై ఉసిగొలుపు అల్ప సంతోషం పొందుతున్నాడని, రానున్న రోజుల్లో నర్సారెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ రెండు గ్రూపులుగా విడిపోవడంతో బిఆర్ఎస్ పార్టీకి లాభం చేకూరేలా ఉందని, కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించి గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అనుకుంటున్నారు.



అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

## అభివృద్ధి పనులపై సమీక్షించిన కార్పోరేటర్

**రాచంద్రాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌కు మంజూరైన నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులపై కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో గురువారం శ్రీనివాస్ నగర్‌కాలనీలో సండే మార్కెట్ వార్డు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ సిసి రోడ్ల కొరకు మంజూరైన 8కోట్లతో వెంటనే పనులు ప్రారంభించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనుల నిర్మాణానికి 1 కోటి రూపాయలు మంజూరు అయినా పనులు చేపట్టకపోవడంతో పలు కాలనీల్లో సిసి రోడ్డు నిర్మించలేకపోతున్నామని, అందుకు అండర్ డ్రైనేజి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. డ్రైనేజి నిర్మాణం పూర్తయిన ప్రాంతాల్లో సిసి రోడ్డు పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డీఈ నరేందర్, ఏఈ ప్రభు, జలమండలి మేనేజర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీలో యాదవుల అభివృద్ధి

**మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



గొర్రెలను పంపిణి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం మాంసంను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగినామని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. మండలంలోని నంది కంది గ్రామంలో గ్రామ సర్పంచ్ కుందేన రాజు ఆధ్వర్యంలో యాదవులకు రెండవ విడత గొర్రెల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన 6 మంది లబ్దిదారులకు మాజీ ఎమ్మెల్యే గొర్రెలను అందించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ గొర్రెలను పోషించుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని యాదవులకు సూచించారు. రానున్న రోజుల్లో పెద్ద పెట్టుబడిగా మారనుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మాంసాన్ని ఎగుమతి చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పరిశ్రమల స్థాపన అవసరం ఉంటుందని, కొత్త పరిశ్రమ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సునీత సుధాకర్, గ్రామ ఉప సర్పంచ్ సునీల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సుధీర్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెల్టూర్ సత్యనారాయణ, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమర్, వెల్టూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నంది కంది గ్రామ యాదవులు, రైతులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



అంబులెన్స్ వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్లు

**జహీరాబాద్, ఆగస్టు, ప్రభాతవార్త:** 108 అంబులెన్స్, అమ్మఒడి వాహనాలను గురువారం స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. ప్రభుత్వం 3 108 అంబులెన్స్, 3 అమ్మఒడి వాహనాలను మంజూరు చేయగా ఎమ్మెల్యే మాణిక్‌రావు టిఎస్ఐ డిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసి వాహనాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం జహీరాబాద్‌కు 6 వాహనాలు మంజూరు చేయడం ఆనందంగా ఉందని, వాహనాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మకమిటి చైర్మన్ విజయ కుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియో ద్దిన్, మండల అధ్యక్షులు తట్టు నారాయణ కురుమ, మొగుడంపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్‌లు సంజీవరెడ్డి, మచ్చేందర్, విజిలెన్స్ సభ్యులు రామకృష్ణ బంటు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సురేష్, ఎంపిటిసి సభ్యులు కుత్బుద్దీన్, సర్పంచ్ జావేద్, మాజీ సర్పంచ్ కలీం, నాయకులు వై నరోత్తం, వైజ్యనాథ్, సుభాష్‌రెడ్డి, ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్, లక్ష్మీకాంత్, ప్రవీణ్ పాటిల్, రఘపతిరెడి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రొండ మల్లారెడ్డికి దక్కిన మరో అరుదైన గౌరవం

**శివ్వంపేట, ఆగస్టు10 ప్రభాతవార్త:** ప్రముఖ వ్యాపారవేత్త, పూడూరు శ్రీ హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త డాక్టర్ రొండ మల్లారెడ్డి మరో అరుదైన గౌరవం దక్కింది. వివరాల్లోకి వెళితే హరిహరాసనం (అయ్యప్ప స్వామికి పవలింపు) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి నగరంకు ఆహ్వానించి రొండ మల్లారెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో దేవుళ్ల కార్యక్రమాలకు సేవలందిస్తున్న రొండ మల్లారెడ్డిని గుర్తించి ఆయనను ఘనంగా సన్మానించినట్లు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమం తిరుపతి నగరంలోని మహతి ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారి మఠం పీఠాధిపతులు హాజరయ్యారు. హరిహరాసనం శతాబ్ది ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తున్న రొండ మల్లారెడ్డి వారు అభినందనించారు. తన జీవితాంతం దేవళ్లకు సేవలందిస్తానని మల్లారెడ్డి అంటున్నారు. నన్ను తిరుపతి నగరంలో సన్మానం చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వెంట నాగేశ్వరరావు, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జెడ్పీటీసీ

**శివ్వంపేట, ఆగస్టు10 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన జిల్లా పరిషత్తు ప్రణాళిక సంఘం సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త అభివృద్ధి పనులను గురువారం పరిశీలించడం జరిగింది. అదేవిధంగా జరుగుతున్న పనులను పరిశీలించిన సంబంధిత శాఖ అధికారులను, సిబ్బందిని ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అన్ని అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మండలంలోని మల్లుపల్లి గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో ఎన్ఐఆర్డీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మల్లుపల్లి తండాకు చెందిన కెతావత్ రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త వారి ఇంటికి వెళ్లి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.